# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు     జాతీయ తెలుగు దినపత్రిక

E69 NEWS



విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387



PUBLISHED: HYDERABAD, JANGAON   సంపుటి :01   సంచిక :13   ఆదివారం 14 జూన్ 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 04   వెల :05/-


## నిమ్స్ ఆస్పత్రిలో కలకలం

### బాలికపై లైంగిక దాడికి యత్నం



2 లో

**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో ఓ బాలికపై లైంగిక దాడి కి యత్నించిన ఘటన కలకలం రేపింది. పంజాగుట్ట పోలీసుల వివరాల ప్రకారం.. నిమ్స్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద పనులు చేస్తున్న ఓ కుటుంబం తాత్కాలికంగా నివాసం ఉంటోంది. తల్లిదండ్రులు లేని సమయంలో ఆ కుటుంబానికి చెందిన బాలిక ఒంటరిగా ఉండడాన్ని గమనించిన ఓ వ్యక్తి ఆమెను గదిలోకి తీసుకెళ్లి తలుపులు వేసి లైంగిక దాడికి యత్నించినట్లు సమాచారం.

# స్కూళ్లకు పాఠ్యపుస్తకాలు

## ఈనెల 15లోగా పూర్తిస్థాయిలో పంపిణీ లక్ష్యం

**న్యూస్ డెస్క్, 12 జూన్ (తెలుగు గళం):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూతన విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ చేరవేసే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ ఏడాది విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో విద్యాశాఖ సరికొత్త నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు అందిస్తున్న వర్క్ బుక్స్ 2026-27 విద్యా సంవత్సరం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సైతం కొత్తగా వర్క్ బుక్స్ పంపిణీ చేయనున్నారు. అభ్యాసన సామర్థ్యాలు పెరగడానికి వర్క్ బుక్స్ ఉపయోగపడుతాయని భావించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గురుకులాల్లోని 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు సుమారు 12 లక్షల మంది వరకు ఉంటారు. అయితే వర్క్ బుక్స్ ఈ నెలాఖరు లేదా జులై మొదటివారంలో అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.



2 లో

## విద్యార్థులకు 'బండి' బంపర్ ఆఫర్

### టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు



2 లో

# పేపర్ లీకేజీలపై రాహుల్ గాంధీ పోరు

### జూన్ 17 నుంచి దేశవ్యాప్తంగా 'విద్యార్థి సదస్సులు'



2 లో

# రేవంత్ బీజేపీ మనిషా అని అనుమానం..

# ఈటల సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** ధాన్యం కొనుగోళ్లను, ప్రాజెక్టులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు అంటూ సీఎం రేవంత్ చేసిన ఆరోపణలపై ఎంపీ ఈటల రాజందర్ స్పందించారు. హైదరాబాద్‌లో ఈటల మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్త నుండి కేంద్రమంత్రి వరకు రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటాం తప్ప అడ్డుకునేది లేదని చెప్పారు. కాంగ్రెస్ హైకమాండ్ మెప్పు కోసమే రేవంత్ రెడ్డి బీజేపీపై విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తరహాలోనే రేవంత్ రెడ్డి తమపై, ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కేంద్రం రూ.6,300 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తెరిపించిందన్నారు.

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కళను సాకారం చేసింది బీజేపీనే అని వ్యాఖ్యానించారు. ఉప్పల్‌లో కడుతున్న ఫ్లైఓవర్, ఎల్ బీనగర్‌లో కట్టిన ఫ్లైఓవర్, ఆరాంగడ్ ఫ్లైఓవర్ ఇవన్నీ వచ్చింది కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. చేసింది చెప్పుకునే కుసంస్కారం తమకు లేదని మండిపడ్డారు. కేంద్రం ఏం ఇచ్చిందో తెలియాలి అంటే రేవంత్ రెడ్డి చర్లపల్లి రైల్వే స్టేషన్ రావాలని అన్నారు. మీరు మాకు నిధులు ఇస్తున్నారు.. ఇంకా కావాలని ప్రధానిని అడగాలి కానీ విమర్శలు ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ కూడా రేవంత్ రెడ్డి లానే మాట్లాడాడని విమర్శించారు.



2 లో

# రీ డెవలప్‌మెంట్‌పై ఫోకస్

# సర్కారు ప్రత్యేక పాలసీ

- పాతబస్తీకి కొత్త రూపు
- చార్మినార్ చుట్టూ మేకోవర్
- వరంగల్ ఫోర్ట్‌కు కొత్త వెలుగు
- ప్రత్యేక అర్బన్ పాలసీ సిద్ధం
- మురికివాడల అభివృద్ధికి ప్రాధాన్యం
- మెట్రోతో పాతబస్తీకి జోష్
- హెరిటేజ్‌తో ఆధునిక అభివృద్ధి
- భవన అనుమతుల్లో సడలింపులు
- యూసీఎఫ్‌కు ప్రతిపాదనలు పంపింపు
- ప్రపంచ నగరాల మోడల్ అధ్యయనం
- హౌసింగ్, కమర్షియల్ జోన్ల విస్తరణ
- అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి ప్రణాళిక
- పాత నగరానికి సరికొత్త వైభవం
- ప్రజల జీవన ప్రమాణాలపై ఫోకస్



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ముఖ్యమైన నగరాలైన హైదరాబాద్, వరంగల్ పట్టణాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అభివృద్ధితోపాటు భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వీటితోపాటే ఇప్పటికే ఉన్న హైదరాబాద్ కోర్ సిటీ, పాతబస్తీని సైతం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్ణయించింది. ఇప్పటి కే ప్రణాళిక రహితంగా నిర్మితమైన ప్రాంతాలను ప్రణాళిక బద్ధంగా నిర్మించడానికి కసరత్తు చేస్తున్నారు.

ఈ రీ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో జనాభా పెరుగుదల, ఆర్థిక పరమైన అంశాలు, ఆధునీకరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలను రూపొందించనున్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ చుట్టూ ఏరియా, వరంగల్‌లోని ఫోర్ట్ ఏరియా చుట్టు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రణాళికలు, ప్రతిపాదనలను సైతం అర్బన్ చాలెంజింగ్ ఫండ్(యూసీఎఫ్)కు పంపించారు. అయితే వరంగల్ నగరానికి ఇప్పటికే యూసీఎఫ్ ఫండ్స్ వచ్చాయి. చార్మినార్ ప్రాంతానికి చెందిన ప్రతిపాదనలకు యూసీఎఫ్ ఆమోదం రావాల్సి ఉంది. మిగతాది 2 లో..

# హైడ్రా కమిషనర్ కు ఊహించని షాక్

### భారీ జరిమానా విధించిన హైకోర్టు




2 లో

## సర్ జరిగిన ప్రాంతాల్లో బీజేపీకి పడని ఓట్లను తొలంగించారు: కేటీఆర్



2 లో

# హైడ్రా కమిషనర్ కు ఊహించని షాక్ భారీ జరిమానా విధించిన హైకోర్టు




**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. ఆయన తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ.. రూ 50 వేల జరిమానా విధించింది. నగర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో వార్తల్లో నిలుస్తున్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు నిర్ణయం హాట్ టాపిక్ గా మారింది. ఒక కేసు విచారణకు సంబంధించి కోర్టు ఆదేశించినప్పటికీ సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకుండా కాలయాపన చేయడంపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించిన హైకోర్టు, కమిషనర్ రంగనాథ్ కు రూ. 50,000 జరిమానా (కాస్ట్) విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది.

సీజే రిలీఫ్ ఫండ్‌కు జమ చేయాలని ఆదేశాలు..

కోర్టుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సమాధానం ఇవ్వడానికి పదే పదే గడువు తీసుకోవడం, కాలయాపన చేయడం సరికాదని న్యాయస్థానం ఈ సందర్భంగా మండిపడింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలా వ్యవహరించడం హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రంగనాథ్‌కు విధించిన ఈ జరిమానా మొత్తాన్ని తక్షణమే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) రిలీఫ్ ఫండ్‌కి జమ చేయాలని న్యాయమూర్తి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విభాగాల ఆలస్యంపై కోర్టు తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇప్పుడు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వర్గాల్లో , రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సర్ జరిగిన ప్రాంతాల్లో బీజేపీకి పడని ఓట్లను తొలగించారు: కేటీఆర్



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరిగిన ప్రాంతాల్లో బీజేపీకి పడవన్న ఓట్లు అన్ని తొలగించారని వార్తలు వస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 27 లక్షల మంది తమకు ఓటు హక్కు ఉంది కానీ, తమను తొలగించారని కోర్టులో కేసు వేశారన్నారు. సర్ తెచ్చి వెస్ట్ బెంగాల్‌లో 95 లక్షల ఓట్లు, బీహార్‌లో 65 లక్షల ఓట్లు తీసేశారని ఆరోపించారు. బీహార్ లో లాలూ ప్రసాద్ యాదవ్ గెలుస్తారని అంతా అనుకున్నారని కానీ ఓడిపోయారని అన్నారు. ఓట్లు తొలగించారని కోర్టులో కేసు నడుస్తున్న సమయంలోనే ఎన్నికలు నిర్వహించారని మమతా బెనర్జీ దిగిపోయారని అన్నారు. తమిళనాడులో మాజీ సీఎం స్టాలిన్ సొంత నియోజకవర్గంలో 80 వేల ఓట్లు తొలగించారన్నారు.

అందుకే ఆయన 10 వేల ఓట్లతో ఓడిపోయాడని చెప్పారు. తెలంగాణలో జూన్ 25 నుండి సర్ ను తీసుకువస్తున్నారని మనం జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. అంతే కాకుండా కాంగ్రెస్ లో పదవులు అమ్ముకుంటున్నారని షబ్బీర్ అలీ చెప్పారని, అది వాస్తవం అని అన్నారు. ఆనాడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పీసీసీ పదవిని అమ్ముకున్నారని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి పదవి కూడా అమ్ముకున్నారు కాబట్టే రాహుల్ గాంధీ ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కూల్చివేతలను మీనాక్షి నటరాజన్ అడ్డుకుందనే కారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ రద్దు అయ్యేలా కేసు వివరాలు లీక్ చేశాడని సంచలన ఆరోపణలు చేశారు.

# విద్యార్థులకు 'బండి' బంపర్ ఆఫర్..టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అదిరిపోయే శుభవార్త చెప్పారు. గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ స్కూళ్లలో 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో పాటు పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, టెన్త్ క్లాస్ బోర్డు పరీక్ష ఫీజును కూడా తానే స్వయంగా చెల్లిస్తానని బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు.

సొంత జీతంతో పరీక్ష ఫీజులు?


ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో అత్యధికులు పేద, కార్మిక కుటుంబాలకు చెందినవారేనని, కనీసం పరీక్ష ఫీజు కట్టడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితులను తాను చూశానని బండి సంజయ్ పేర్కొన్నారు. అందుకే తన సొంత జీతం డబ్బుల నుండి నియోజకవర్గంలోని దాదాపు 12 వేల మందికి పైగా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని చెల్లించనున్నట్లు తెలిపారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో వేలాది సైకిళ్లను కొనుగోలు చేసి పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

ఒక ఎంపీగా గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూల్ పిల్లల బాధ్యతను ఈ స్థాయిలో భుజానికెత్తుకోవడం దేశంలోనే ఇదే తొలిసారి అని ఆయన అనుచరులు చెబుతున్నారు. మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, సిద్ధిపేట, హన్మకొండ జిల్లాల పరిధిలోని కరీంనగర్ లోక్‌సభ స్థానానికి చెందిన వేలాది మంది పేద విద్యార్థుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

# నిమ్స్ ఆస్పత్రిలో కలకలం.. బాలికపై లైంగిక దాడికి యత్నం

మొదటి పేజీ తరువాయి

అయితే బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా, నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.




ప్రాథమిక విచారణలో నిందితుడు శంభు బండారిగా పోలీసులు గుర్తించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో బాలికపై జరిగిన అమానుష ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, అదే సమయంలో నిమ్స్ ప్రాంగణంలో మరో బాలికపై లైంగిక దాడి యత్నం జరగడం ఆందోళనకు గురిచేస్తోంది. ఆసుపత్రి ఆవరణలో భద్రతా ఏర్పాట్లపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# వాయుసేన విమాన ప్రమాదంలో తీవ్ర విషాదం.. ఐదుగురు రక్షణ సిబ్బంది మృతి



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** అసోంలోని జోర్హట్ ఎయిర్‌బేస్ వద్ద శనివారం ఉదయం భారత వాయుసేన రవాణా విమాన ప్రమాదం కూలిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర విషాదం నెలకొన్నట్లు తెలుస్తుంది. ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ అవుతున్న సమయంలో వాయుసేనకు చెందిన ఏఎన్-32 రకం విమానం ఒక్కసారిగా కూలిపోవడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు రక్షణ సిబ్బంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతుల్లో ఇద్దరు ఉన్నతాధికారులు

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో ఇద్దరు వాయుసేన అధికారులు కాగా, మిగిలిన ముగ్గురు ఇతర విమాన సిబ్బంది ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరొక సిబ్బందిని రెస్క్యూ టీమ్స్ తక్షణమే సమీపంలోని సైనిక ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రన్‌వేపై ల్యాండైన తరుణంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే విమానం అదుపుతప్పి కూలిపోయి, మంటల్లో చిక్కుకుందని ప్రాథమిక నివేదికలు తెలుపుతున్నాయి. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు వాయుసేన ఉన్నతాధికారులు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించారు. కాగా ఐదుగురు రక్షణ సిబ్బంది మృతిపై వాయుసేన అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.

# పేపర్ లీకేజీలపై రాహుల్ గాంధీ పోరు జూన్ 17 నుంచి దేశవ్యాప్తంగా 'విద్యార్థి సదస్సులు'



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** భారత పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేపర్ లీకేజీ ఘటనలపై దృష్టి సారించారు. త్వరలో కీలక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనుండటంతో బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు ప్రారంభించిన రాహుల్ గాంధీ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సరికొత్త కార్యాచరణను ప్రకటించారు. ఈ మేరకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా భారీ ఎత్తున 'విద్యార్థి సదస్సులను' నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల లీకేజీల వల్ల నష్టపోయిన లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగ అభ్యర్థులు, విద్యావేత్తలు, యువజన సంఘాలను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ దేశవ్యాప్త ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన స్పష్టం చేశారు.

చాశ్రీంశీ =ఘుం – ఆ సమయంలో బట్టల సువాసన.. మీ ఆరోగ్యాన్ని దెబ్బతీయవచ్చు!

కోటా నుంచి ఢిల్లీ వరకు షెడ్యూల్ ఖరారు..

రాహుల్ గాంధీ నిర్వహించబోయే ఈ భారీ విద్యార్థి సదస్సుల షెడ్యూల్‌ను కేసీ వేణుగోపాల్ అధికారికంగా విడుదల చేశారు.

జూన్ 17: కోచింగ్ హబ్‌గా పేరుగాంచిన రాజస్థాన్‌లోని కోటా లో మొదటి భారీ సదస్సు ప్రారంభం కానుంది.

జూలై 10: ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్) లో రెండవ సదస్సు జరుగుతుంది.

జూలై 11: బీహార్ రాజధాని పాట్నా లో మూడవ విద్యార్థి మహాసభను నిర్వహిస్తారు.

జూలై 14: దేశ రాజధాని న్యూఢిల్లీ లో ముగింపు సదస్సు భారీ ఎత్తున జరగనుంది.

యువత ఆకాంక్షల రక్షణే లక్ష్యం..

యువత యొక్క భవిష్యత్తు అవినీతి, ప్రభుత్వ అసమర్థతకు బలికానివ్వకూడదనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఈ నిర్ణయం తీసుకున్నారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, స్థానిక కాంగ్రెస్ కమిటీలు దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కోచింగ్ సెంటర్లు, పాఠశాలల్లో విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమవుతాయని వివరించారు. నీట్ పరీక్షల వికేంద్రీకరణ, పరీక్షల ఫీజుల రద్దు, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లను ఈ సదస్సుల ద్వారా వీధుల్లోకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ బీజేపీ మనిషా అని అనుమానం.. ఈటల సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



రేవంత్ రెడ్డి మోడీని కలిసినప్పుడు ఒకలా ఢిల్లీకి వెళ్లొచ్చిన తరవాత మరోలా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. మల్కాజ్ గిరికి మెట్రో వస్తే ఈటలకు పేరు వస్తుందని కిషన్ రెడ్డి అడ్డుకుంటారని చెప్పడం వార్తల్లో హెడ్ లైన్ గా మారేందుకేనని మండిపడ్డారు. మల్కాజ్ గిరికి మెట్రో వస్తే కిషన్ రెడ్డి చాలా సంతోషిస్తారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆ భ్రమలో ఉండాల్సిన అవసరంలేదని చెప్పారు. ఇలాంటి చౌకబారు విమర్శలు రేవంత్ మానుకోవాలన్నారు. రేవంత్ బీజేపీ వ్యక్తా అని వాళ్ల హైకమాండ్‌కు అనుమానం ఉందని అందుకే వాళ్ల మెప్పుకోసం ఇలాంటి కామెంట్లు చేస్తాడని కౌంటర్ ఇచ్చారు.

# మైనర్లపై జరుగుతున్న దాడులపై రేవంత్ రెడ్డి స్పందించాలి: కవిత



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** ఖమ్మంలో 12 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం ఘటనలో నిందితుడిని ఉరి తీసి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనలో తీవ్రంగా గాయపడి నిమ్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారిని ఇవాళ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. మైనర్లపై రోజూ దారుణాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఇటువంటి దారుణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనలో నిందితుడిని ఉరితీసి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే బాలికకు నెలకు రూ.50 వేల పింఛన్, తల్లిదండ్రులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# రీ డెవలప్‌మెంట్‌పై ఫోకస్..సర్కారు ప్రత్యేక పాలసీ

మొదటి పేజీ తరువాయి



ప్రపంచ నగరాల్లో అధ్యయనం

ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు విభిన్న దృష్టి, ప్రమాణాలతో గణనీయమైన పునరాభివృద్ధి చెందుతున్నాయి. వీటిని అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జపాన్‌లోని టోక్యో నగరాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు. హాంబర్గ్‌లోని హాఫెన్‌సిటీ ఒక ముఖ్యమైన పట్టణ పునరుజ్జీవన ప్రాజెక్ట్. దీన్ని ఓడరేవు ఆధారంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. చైనాలోని చాంగ్‌కింగ్ పట్టణం వేగవంతమైన జనాభా పెరుగుదల ఆధారంగా అభివృద్ధి చేశారు. సింగపూర్‌లోని ఫారెస్ట్ సిటీని అభివృద్ధి చేశారు.

హైదరాబాద్‌పై ఫోకస్

హైదరాబాద్ మహానగరంలో జనాభా పెరుగుదల, ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాలయ కల్పన, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, ఆధునీకరణ వంటి అంశాల ఆధారంగా రీ డెవలప్‌మెంట్ ప్లాన్ రూపొందించనున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ సిటీ లో జనాభా పెరిగిపోయింది. దీంతోపాటు నగరం ప్యాక్ అయింది. కొత్తగా హౌసింగ్ ప్రాజెక్టులు వచ్చే అవకాశం లేదు. పైగా హైదరాబాద్ అంటే ఒకప్పుడు సికింద్రాబాద్, పాతబస్తీ చెప్పుకునేవారు. కానీ మారుతున్న పరిస్థితుల కారణంగా హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ, మాదాపూర్ ఒక్క మాటలో చెప్పాలంటే ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని ప్రాంతాల గురించి చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్ నగరాన్ని రీ డెవలప్‌మెంట్ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మురికివాడలను అభివృద్ధి, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం, కమర్షియల్ ఏరియాల అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాంతాల అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

చార్మినార్ చుట్టూ ప్రాంతాల్లో..

పాతబస్తీలోనూ మెట్రో రైలు ప్రాజెక్టు వేగంగా జరుగుతున్నాయి. మెట్రో రైలు పూర్తయితే పాతబస్తీలో అభివృద్ధి పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు రీ డెవలప్‌మెంట్ ప్రణాళికలో భాగంగా చార్మినార్ చుట్టూ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు పేరుతో చేపట్టిన పనులు ఏండ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. దీంతో ప్రాజెక్టు వ్యయం పెరుగుతూనే ఉంది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం సమీప ప్రాంతం తరహాలో చార్మినార్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

చార్మినార్ చుట్టూ ఉన్న లాడ్ బజార్, గుల్జార్ హౌస్, మక్కా మసీదు, సర్దార్ మహాల్ వంటి హెరిటేజ్ బిల్డింగ్స్‌తోపాటు రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్ పూర్తిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు చార్మినార్ చుట్టూ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల్లో ప్రభుత్వం సడలింపు సైతం ఇవ్వాలని నిర్ణయించినట్టు అధికారులు చెబుతున్నారు.

వరంగల్ ఫోర్ట్ చుట్టూ..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఫోర్ట్ ఏరియా చుట్టూ ప్రాంతాలను రీ డెవలప్‌మెంట్ ప్రణాళికలో భాగంగానే అభివృద్ధి చేయనున్నారు. ఫోర్ట్ ఏరియా తో పాటు భద్రకాళి టెంపుల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లను సైతం అభివృద్ధి చేయనున్నారు. అయితే ఇప్పటికే వరంగల్ నగరానికి యూసీఎఫ్ నిధులు రూ.4,674 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే పోర్ట్ చుట్టూ ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ కూడా భవన నిర్మాణ అనుమతుల్లో సడలింపు ఇవ్వనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలో ఈసారి ఖరీఫ్ సాగు డౌన్



**న్యూస్ డెస్క్,13 జూన్ (తెలుగు గళం):** రాష్ట్రంలో ఎప్పుడు లేనివిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో పంట సాగు తగ్గుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఎల్?నినో ప్రభావం తో రైతులు కూరగాయలు, పండ్లు, తోటల సాగుకు సిద్ధమవుతున్నారు. దీంతో వరిసాగు సగానికి పైగా తగ్గుతుందని భావిస్తోంది. ఈ వానాకాలం సీజన్?లో 134 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయాలని గత నెలలో రైతులకు సూచించి ఆ దిశగా విత్తనాలు, యూరియా అందుబాటులో ఉంచింది. వాతావరణ శాఖ జూలై, ఆగస్టు నెలలో మధ్యంతర కరువు వస్తుందని, ఆరుతడి పంటలే వేయాలని ఆదేశించింది. వ్యవసాయ, ఉద్యాన శాఖ సంయుక్తంగా గ్రామాల్లో రైతులకు నీటి వినియోగం అధికంగా ఉన్న పంటలు వేయవద్దని తక్కువ నీరు అవసరమున్న పంటలే సాగు చేయాలని ప్రచారం చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ ఈ సీజన్?లో 95 లక్షల నుంచి కోటి ఎకరాలు వరకు వివిధ రకాల పంటలు సాగు అంచనా వేస్తుంది.

గత వానాకాలంలో 131 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఈసారి వర్షాభావ పరిస్థితులతో 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గుతుందని భావిస్తోంది. ఈసారి సాగు అయ్యే దానిలో 45లక్షల ఎకరాలు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు యూరియా కొరత ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. యాప్? తీసుకరావడంతో బుకింగ్ ?చేసుకోవడం రైతులకు కష్టంగా మారింది. డిగ్రీ చదువుకున్న యువత కనిపిస్తే వారి ఇంటి వద్ద గంటల తరబడి వేచి చూసి యూరియా బుకింగ్? చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చాలా మంది రైతులు గతంలో కొనుగోలు చేసిన దానికంటే ఈసారి యూరియా వాడకం తగ్గిస్తున్నారు. పంట పండింతే చాలు అని అప్పలు చేయకుండా కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఆరు తడితోనే ఆదాయం..

రైతులు కూరగాయలు, పండ్లు, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలు, శనగలు పంటలు వేస్తే అధిక ఆదాయం వస్తోందని ఉద్యాన శాఖ పేర్కొంటుంది. ఈ ఏడాది నుంచి మార్కెట్?సౌకర్యాలు మెరుగుపరుచుతున్నట్టు, చేనులో నుంచి తీసుకొచ్చి పంట అమ్మేందుకు ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేస్తుంది. మొన్నటి వరకు రైతులు కూరగాయలు, పండ్లు మార్కెట్?కు తీసుకొచ్చినప్పడే ధరల పడిపోతాయి. అదే దళారులు కొనుగోలు చేసి సరుకులు రెండింతలు ధరల వస్తోంది. ఈసారి అలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు చేపడుతోంది.

ఈ వానాకాలంలో వ్యవసాయ శాఖ వేరుశనగ 26 వేల ఎకరాలు, నువ్వులు 650 ఎకరాలు, పొద్దు తిరుగుడు 150 ఎకరాలు, కుసుమలు 3,600 ఎకరాల్లో సాగు కావచ్చని గణాంకాలు వేస్తోంది. జొన్నలు 39 వేల ఎకరాలు, సజ్జలు 1200 ఎకరాల్లోనే సాగు అయ్యే అవకాశం ఉందని భావిస్తోంది. మొక్కజొన్న 5.40 లక్షల ఎకరాలు, కంది పంట 5.10 లక్షల ఎకరాల్లో వేయాలని టార్గెట్ పెట్టుకుంది. మిర్చి 1.90 లక్షల ఎకరాలు, సోయాబీన్? 4.10 లక్షల ఎకరాలు, పెసర్లు 65 వేల ఎకరాలు. మినుములు 28 ఎకరాలు రైతులు సాగు చేసేలా ప్రయత్నాలు చేస్తోంది.

కౌలు రైతులు దూరం

ఈ ఏడాదిలో యూరియా ధరలు భారీగా పెరిగాయి. విత్తనాలు ధరలు భగ్గమంటున్నాయి. భూమి కలిగిన పట్టాదారులు ఏడాదికి చెల్లించే కౌలు కూడా పెంచారు. గత ఐదారేళ్లుగా కూలీల కొరత వేధిస్తోంది. ఇన్ని సమస్యల మధ్య భూమి కౌలుకు తీసుకోని అప్పులు చేసి పంట పండించడం కంటే పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లడం ఉత్తమమనే ఆలోచనలో కౌలు రైతులు ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా, క్రాప్ రుణాలు, ప్రకృతి విపత్తులకు నష్టం జరిగితే ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో వ్యవసాయానికి మొగ్గు చూపినట్టు రైతు సంఘాలు చెబుతున్నాయి.

వరి పంట సాగు చేస్తే కౌలు, ఎరువులు, దుక్కులు దున్నడం, వరినాట్లకు కూలీలు, వరి కోత, కేంద్రాలకు ధాన్యం తరలింపు వంటి ఖర్చులు ఒక ఎకరానికి రూ. 60 వేలు వస్తుంది. అదే విధంగా పత్తి పంట సాగు చేస్తే కౌలు ధర ఎకరానికి రూ.20 వేలు, ట్రాక్టర్‌తో దున్నకాలు రూ. 5వేలు, విత్తనాలు, కలుపు కూలీలకు రూ.6 వేలు, గింజలకు రూ. 2 వేలు, ఎరువులు చల్లే కూలీలకు రూ.6వేలు, రసాయనిక ఎరువులు రూ.10 వేలు, పురుగు మందులు రూ. 8 వేలు, పత్తి తీయడానికి రూ.15 వేలు ఇవే కాకుండా ఇతర ఖర్చులతో రూ.81 వేలు వస్తోందని అన్నదాతలు వెల్లడించారు.

# సోనస్ కార్పొరేట్ క్రికెట్ లీగ్ 2026 టోర్నమెంట్ కప్ ను ఆవిష్కరించిన డాక్టర్ జేమ్స్ వాట్స్ కొమ్ము

## యువతను క్రీడలలో ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలనే లక్ష్యం

## ప్రముఖ ప్రవాస భారతీయులు సోనస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ఫౌండర్ అండ్ సీఈవో జేమ్స్ వాట్స్ కొమ్ము



రాజమండ్రి (తెలుగు గళం)జూన్ 13 : సోనస్ కార్పొరేట్ క్రికెట్ లీగ్ 2026 టోర్నమెంట్ కప్ ను ప్రముఖ ప్రవాస భారతీయులు, సోనస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ఫౌండర్ అండ్ సీఈవో జేమ్స్ వర్ట్స్ కొమ్ము ఆవిష్కరించారు. శనివారం రాజమండ్రి షెల్టాన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ స్పాన్సర్స్ గా సోనస్ క్రికెట్ లీగ్ 2026 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.12 టీములు పాల్గొనే ఈ పోటీలలో ప్రభుత్వ ఉద్యోగులు తమ విరామ సమయం శని, ఆదివారాలు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతి ప్రధానం చేస్తామని అన్నారు. ఉద్యోగులలో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఒత్తిడి తట్టుకునేందుకు క్రీడలు తోడ్పడతాయని అన్నారు.


సోనస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ కో ఫౌండర్ సామ్యూల్ బాబు మాట్లాడుతూ 2వ సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం ఆనందదాయమని అన్నారు. గతంలో రంజి ట్రోఫీ ఆడితే గాని నేషనల్ స్థాయికి క్రికెట్ క్రీడాకారులు వచ్చేవారు కాదని అయితే ప్రస్తుతరణలో డాక్టర్ జేమ్స్ వాట్స్ కొమ్ము వంటి వారి స్పాన్సర్ చేసి ప్రోత్సహించడం వలన క్రీడాకారులకు అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.

డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రికెట్ క్రీడా ఆరోగ్యానికి తో పాటు మానస అని ఇస్తాయని అన్నారు. ఈ క్రీడల ద్వారా లక్షలాదిమంది ఆనందం పొందుతారని అన్నారు. సోనస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఒంటి సంస్థలు సహకారం ఉంటే భారతదేశంలో క్రీడాకారులు మరింత రాణిస్తారని అన్నారు.

ప్రముఖ సినీ నటులు భద్రం మాట్లాడుతూ డాక్టర్ జేమ్స్ వాట్స్ కొమ్ము సాఫ్ట్వేర్ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వైద్యం వ్యాపారంలా మారిన ప్రస్తుత తరుణంలో సమన్వయి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అలాగే తన మాతృభూమి యువకులకు క్రీడలలో జాతీయస్థాయిలో రాణించాలని ఉద్దేశంతో క్రీడలలో కూడా ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. క్రికెట్ క్రీడ గెలుపోటములు ఎలా ఉన్నప్పటికీ మానసిక స్థితి జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలనేది నేర్పుతుందని చెప్పారు . ప్రతి వ్యక్తి రోజుకు 5 అడుగులు వేయడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చునని వైద్యులు సూచిస్తున్నారని వివరించారు. యువకులకు 5 స్టెప్స్ సంస్థను స్థాపించి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్పొరేట్ క్రికెట్ లెజెండ్ – 2026 టోర్నమెంట్ కప్ టోర్నమెంట్లో పాల్గొనే 12 జట్ల కెప్టెన్లు, సోనస్ సొల్యూషన్స్ సాఫ్ట్వేర్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. రాజమండ్రిలో మొట్టమొదటిసారిగా క్రికెట్ లీగ్ మ్యాచ్ లు లైవ్ స్క్రీన్ లపై ప్రసారం అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

డాక్టర్ చిమ్మలరి శ్రీనివాస్ రూపొందించిన సోనస్ ఏఐ ఎని సెంట్స్ హబ్ సాఫ్ట్ వేర్ ను డాక్టర్ జేమ్స్ వాట్స్ కొమ్ము ఆవిష్కరించారు. డాక్టర్ శ్రీనివాస్ రూపొందించిన యాప్ ను సోనస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ జేమ్స్ వాట్స్ కొమ్ముకు బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విలేకరులకు ఉపయోగపడే విధంగా ఒక యాప్ ను రూపొందిస్తానని డాక్టర్ శ్రీనివాస్ విలేకరులకు హామీ ఇచ్చారు.

# కాకినాడ జిల్లాలో 'గ్రేటర్ ఫ్లెమింగోల' సందడి



తాళ్ళరేవు (తెలుగు గళం)జూన్ 13 : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం కోరింగ అభయారణ్యం హోప్ ఐలాండ్ కు వెళ్లే సముద్ర మొగ వద్ద వలస పక్షులైన గ్రేటర్ ఫ్లెమింగోలు సందడి చేశాయి. బోటు షికారుకు వెళ్లిన పర్యాటకులను ఫ్లెమింగోల గుంపు కనిపించింది. ఫ్లెమింగోలను ఫోటోలు తీస్తూ పర్యాటకులు ఆనందం వ్యక్తం చేశారు.. అభయారణ్యం లో 30 నుం చి 32 ఫ్లెమింగోల గుంపును కనుగొన్నట్లు ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వర ప్రసాద్ తెలిపారు.గత ఏడాది కేవలం ఒక్క ఫ్లెమింగో మాత్రమే కనిపించిందిని. ఈ ఏడాది జనవరి లో 70, ప్రస్తుతం 32 ఫ్లెమింగోలు రావడం శుభపరిణామమన్నారు. కోరింగ అభయారణ్యంలోని చిత్తడి నేలలు వలస పక్షుల రాకకు అనుకూలంగా ఉండడం తో ఫ్లెమింగో, తదితర పక్షి జాతులు తరలి వస్తున్నాయన్నారు..

## చందానగర్‌లో ఘనంగా

# 'Vida స్కూల్' ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు




చందానగర్, తెలుగు గళం : చందానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీవిద్య స్కూల్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రవికుమార్ యాదవ్ కలిసి పలువురు నాయకులు పాల్గొని పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడే విద్యాసంస్థగా శ్రీవిద్య స్కూల్ ఎదగాలని ఆకాంక్షించారు. ఆధునిక విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించే విధంగా విద్యాబోధన జరగాలని సూచించారు.

కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు కాశీనాథ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ విద్యాసంస్థ భవిష్యత్తులో గొప్ప విజయాలను సాధించి విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, ఉత్తమ విద్యను అందించే కేంద్రంగా శ్రీవిద్య స్కూల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# వర్షంలోనూ విధుల్లోనే.. ప్రజల భద్రతే లక్ష్యం!

## అప్రమత్తంగా సైబరాబాద్ పోలీసులు.. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు అండ



సైబరాబాద్(తెలుగు గళం): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శనివారం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటూ, వాహనదారులకు అవసరమైన సూచనలు అందిస్తున్నారు.

మరోవైపు లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలుస్తున్నారు. నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరిస్తున్నారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండగా, ప్రజల భద్రతే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని, వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# రాపూరులో కనులపండువగా శ్రీ శ్రీ బలరామ కృష్ణ రథయాత్ర!



నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం): –రాపూరు పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. నెల్లూరు ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహించిన శ్రీ శ్రీ బలరామకృష్ణ రథయాత్ర అత్యంత వైభవంగా, కనులపండువగా సాగింది. శనివారం సాయంత్రం ప్రారంభమైన ఈ రథయాత్రను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

రథయాత్ర సాగే మార్గమంతటా స్థానిక మహిళలు రంగురంగుల ముగ్గులతో, తోరణాలతో పురవీధులను అందంగా అలంకరించారు. మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ భక్తులు, మహిళలు, యువతీ యువకులు అత్యంత భక్తిశ్రద్ధలతో "గోవిందా.. హరిబోల్" "హరే క్రిష్ణ హరే హరే" అంటూ రథాన్ని ముందుకు లాగారు.

యాత్ర పొడవునా ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు చేసిన 'హరే కృష్ణ హరే రామ' భజన కీర్తనలతో రాపూరు పట్టణం మొత్తం ఆధ్యాత్మిక సంద్రంగా మారింది. భక్తుల హరినామస్మరణతో రాపూరు మార్మోగింది.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తరలివచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు, స్థానిక దాతలు విస్తృతంగా మజ్జిగ, చలివేంద్రాలు, తాగునీటి వసతి మరియు స్వామివారి ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాపూరు సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాపూరు, సైదాపురం, కండలేరు డ్యాం ఎస్ఐలు మరియు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

పట్టణంలో తొలిసారిగా ఇంతటి భారీ రథయాత్రను కన్నులపండువగా, ఎక్కడా చిన్న లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించిన ఇస్కాన్ ప్రతినిధులకు, స్థానిక కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద సేవకులకు రాపూరు పట్టణ ప్రజలు మరియు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం స్థానికులలో ఎనలేని ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.

# హోం మంత్రి అనితపై వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు: టీడీపీ నాయకులు



అనకాపల్లి జిల్లా,జూన్ 13 నక్కపల్లి,తెలుగు గళం : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు,మహిళా నేతలు శనివారం నక్కపల్లిలోని మంత్రి నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా నాయకులు నిరసనగా గుడ్లు పగలగొట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ,హోం మంత్రిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు.మహిళలను గౌరవించని రాజకీయ సంస్కృతి కారణంగానే వైసీపీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు.రాష్ట్ర స్థాయిలో పాయకరావుపేటకు గుర్తింపు తీసుకొచ్చిన నాయకురాలు అనిత అని కొనియాడారు.టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ,రాష్ట్ర హోం మంత్రిగా అనిత సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు.ఆమెపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని అన్నారు.బుల్లెట్‌ప్రూఫ్ వాహనంపై చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని,ఆ వాహనం గతంలోనే కొనుగోలు చేసినదని పేర్కొన్నారు.పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అనిత కృషి చేస్తున్నారని,పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.అనకాపల్లి జిల్లా టీడీపీ మహిళా నాయకురాలు రమాకుమారి మాట్లాడుతూ,మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం సమాజం అంగీకరించదని అన్నారు.మహిళల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే మహిళలు తీవ్రంగా స్పందిస్తారని హెచ్చరించారు.టీడీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ప్రతిపక్ష నాయకులకు సూచించారు. మహిళా నేతలు మునీష, నాగలక్ష్మి మాట్లాడుతూ,మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.హోం మంత్రి అనితను ఆదర్శంగా తీసుకుని మహిళలు ప్రజా జీవితంలో ముందుకు వస్తున్నారని చెప్పారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని గుడివాడ అమర్నాథ్‌కు హితవు పలికారు.పీఏసీఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ,భద్రతా నిబంధనల ప్రకారం ప్రజాప్రతినిధులకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు కేటాయించడం సాధారణ ప్రక్రియేనని అన్నారు. హోం మంత్రి అనిత పనితీరును చూసి రాజకీయ ప్రత్యర్థులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి - ఎస్పీ



తెలుగు గళం: గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలనీ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ కోరారు.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చివ్వెంల మండలం లో డ్రగ్స్ నిర్మూలన పట్ల యువత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదనీ, దీనికోసం పోలీసు, పాలనా యంత్రాంగంతో కలిసి యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఉన్నత లక్ష్యాల వైపు సాధన చేయాల్సిన యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.. దేశానికి వెన్నుముక లాంటి యువత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి విక్రయాలు జరుగుతున్నా, వాటి మూలాలు ఉన్నా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి సహకరించాలనీ కోరారు.. అనంతరం డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులు, యువత చేత ప్రతిజ్ఞ చేయించారు..

# కూటమి ప్రభుత్వం పతనం



కడపజిల్లా (తెలుగు గళం) జూన్ 13: వెన్నుపోటుకు రెండేళ్లు సక్సెస్ తో ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో తేలిపోయింది అంటూ వైఎస్సార్సీపి కడపజిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ..నిన్నటి తిరుపతిలో మీరు నడిపిన విజయోత్సవ సభలో మీరు చెప్పిన అపద్దాలు,మోసాలు, చూసి అది మీ అంతిమ వీడ్కోలు సభను తలపించింది అంటూ ఇక మిమ్మల్ని శాశ్వతంగా ఇంటికి సాగనంపడం ఖాయం,ఈ సారి కూటమి గా వచ్చిన మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరు సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ అంటూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి మోసం చేశారు. మొత్తం 143 హామీలు తన మేనిఫెస్టోలోను బాండ్ల రూపేనా,ప్రతి ఇంటికీ వెళ్లి బాండ్లు రాసి మరి ఇచ్చారు. కానీ ఈ రోజు రాష్ట్ర ప్రజలు ఒకటే ప్రశ్న అడుగుతున్నారు. ఆహామీలు ఏమయ్యాయి చంద్రబాబుగారూ?అని సమాధానం చెప్పకుండా దొంగ తిరుగుడు మాటలతో కాలం వెళ్లదీస్తున్నావు అంటూ సూటిగా ప్రశ్నించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు





నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం):– గూడూరు నుంచి పెంచలకోన క్షేత్రానికి దైవ దర్శనం కోసం వెళుతుండగా శనివారం రాపూరు మండల పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఏపూరు – కొత్త గుండవోలు గ్రామాల మధ్యలో ఉన్న మర్రిచెట్టు వద్దకు రాగానే అకస్మాత్తుగా పశువులు రోడ్డు మీదకి అడ్డం రావడంతో ఆటోను అదుపు చేయలేక డ్రైవర్ బ్రేక్ వేయడంతో వాహనం రోడ్డుపైనే అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న గూడూరుకు చెందిన సుబ్బమ్మ (70) తలకు తీవ్ర గాయమైంది. అలాగే లత (35), వెంకటేశ్వర్లు (65) అనే ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఆదుకున్నారు.?వెంటనే సమాచారం అందుకున్న 108 అత్యవసర వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అభిషేక్‌ను క్షమించాను

## : కల్యాణ్ బెనర్జీ యూటర్న్



తెలుగు గళం: అభిషేక్ కావాలో, తాను కావాలో తేల్చుకోవాలని మమతా బెనర్జీకి అల్టిమేటం జారీ చేసిన కళ్యాణ్ బెనర్జీ యూటర్న్ తీసుకున్నారు. అభిషేక్ విషయంలో మాట మార్చారు. అతడు తన కొడుకులాంటి వాడని.. కొడుకు తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుందని పేర్కొన్నారు. అభిషేక్‌ను క్షమిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతిపక్షం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితిని బెంగాల్ ఎప్పుడూ ఎదుర్కోలేదన్నారు.

టీఎంసీని వీడిన ఎంపీలపై కళ్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. భాజపా వేసిన ఎత్తుగడను అర్థం చేసుకోలేక వారంతా పార్టీని వీడారని..ఇప్పుడు ఆ పార్టీ నేతల నీడలో బతకాల్సి వస్తుందని పేర్కొన్నారు. టీఎంసీ, కాంగ్రెస్‌లో విలీనమవ్వనుందని వస్తున్న వార్తలను ఖండించారు.

కాగా కల్యాణ్ బెనర్జీ గురువారం మీడియాతో మాట్లాడుతూ మమతకు అల్టిమేటం జారీ చేశారు. అభిషేక్ కావాలో, తాను కావాలో తేల్చుకోవాలన్నారు. "అభిషేక్ వల్లే ఈ రోజు పార్టీ నాశనమైంది. అహంకారంతో ఆయన ప్రవర్తిస్తున్నారు. సీనియర్లకు గౌరవం ఇవ్వరు. నేను ఇప్పటికీ మమత వైపే ఉన్నాను. అయితే ఎవరు కావాలో దీదీ తేల్చుకోవాలి. అభిషేక్ వైపు ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే.. నేను నా నిర్ణయం తీసుకుంటా" అని స్పష్టం చేశారు. కలకత్తా హైకోర్టులో విచారణ జరుగుతున్న సంతకాల ఫోర్జరీ కేసులో తాను అభిషేక్ న్యాయవాదిగా ఉన్నానని, కానీ తనకు తెలియకుండా ఈ వ్యాజ్యంలో మరో పిటిషన్‌ను జూనియర్ లాయర్ వేశారని అన్నారు. ఇది తనకు అవమానకరమని బెనర్జీ అన్నారు. అభిషేకే ఈ పని చేయించారని.. ఇక నుంచి ఆయన కేసులు తాను వాదించనని తెలిపారు.

# షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు ఇచ్చాం

## : టీపీసీసీ చీఫ్



హైదరాబాద్,తెలుగు గళం: : మహిళలను చులకన చేస్తూ సీనియర్ నేత షబ్బీర్ అలీ మాట్లాడటం విచారకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ వ్యవహారంలో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఏడాది క్రితం మాట్లాడిన ఆడియో బయటకు వచ్చిందన్నారు. తన ఆస్తులు, వ్యక్తిత్వం ఏంటో నిజామాబాద్ ప్రజలకు తెలుసన్నారు.

మీనాక్షీ నటరాజన్ విషయంలో భాజపా తీరు అప్రజాస్వామికమని విమర్శించారు. "మనది ప్రజాస్వామ్య దేశమా? నియంత దేశమా? మీనాక్షీ నటరాజన్‌కు ఆ కేసుకు అసలు సంబంధమే లేదు. ఆమెపై ఎఫ్ఐఆర్, కేసు నమోదు కాలేదు. కేవలం నోటీసు మాత్రమే వచ్చింది. రాజ్యసభలో బలం పెంచుకోవాలని భాజపా కుట్ర చేసింది. ఓటు చోరీతోపాటు.. ఇప్పుడు సీటు చోరీ చేసింది" అని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.


# హైదరాబాద్‌లో ఏడుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్




తెలుగు గళం: హైదరాబాద్ నగరంలోని జీడిమెట్ల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న ఏడుగురు బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్టు చేశారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీలోని ఓ అద్దె ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. వీసా, పాస్‌పోర్టు లాంటి ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా వారు అక్రమంగా దేశంలోకి ప్రవేశించి నివసిస్తున్నట్లు నిర్ధారించుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ కేంద్రానికి తరలించారు.

'గుర్తించు-తొలగించు-బహిష్కరించు' అనే వ్యూహంతో ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. అనుమానిత చొరబాటుదారులను తక్షణమే దేశం విడిచి వెళ్లాలని ముఖ్యమంత్రి సువేందు అధికారి హెచ్చరించడంతో పాటు, 23 జిల్లాల్లో ప్రత్యేక 'నిర్బంధ కేంద్రాలను' ఏర్పాటు చేశారు. గతంలో ఆగిపోయిన ఈ బహిష్కరణ ప్రక్రియను మళ్లీ వేగవంతం చేశారు. అలాగే.. ప్రభుత్వ కఠిన చర్యలతో వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు బితారి-హకింపూర్ సరిహద్దుల ద్వారా స్వదేశానికి వెళ్లేందుకు బారులు తీరుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ముమ్మరంగా సాగుతున్న ఈ తరలింపు ప్రక్రియ ఇప్పుడు తెలంగాణలోనూ కనిపిస్తుండటం గమనార్హం.

# చాటింగ్ చేస్తోందని మందలిస్తే పుట్టింటికి.. మాజీ ప్రియుడితో కలిసి ఆత్మహత్య



కొల్లాపూర్,తెలుగు గళం: :మాజీ ప్రియుడితో కలిసి ఓ వివాహిత.. మామిడి తోటలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శివ (25), రేణుక (23) గతంలో ప్రేమించుకున్నారు. కానీ.. ఇద్దరి తల్లిదండ్రులూ పెళ్లికి ఒప్పుకోలేదు. రెండేళ్ల క్రితం ఆమెకు వేరే వ్యక్తితో పెళ్లయ్యింది. ఏడాది వయసున్న కుమార్తె ఉంది. వారం క్రితం మాజీ ప్రియుడితో ఆమె చాటింగ్ చేస్తుంటే భర్త మందలించడంతో పుట్టింటికి వచ్చిందని బంధువులు తెలిపారు. ఈ క్రమంలోనే అర్ధరాత్రి సమయంలో ఆమె ఇంటినుంచి వెళ్లిపోగా.. పాప ఏడుపు విని కుటుంబ సభ్యులు నిద్రలేచారు. ఆమె కోసం గాలించగా.. గ్రామ శివారులో ఇద్దరూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఉదయం సమాచారం అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రష్యా చమురుపై భారత్‌కు ఫిన్లాండ్ మద్దతు.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు



తెలుగు గళం: రష్యా చమురు కొనుగోలుపై వెస్ట్రన్ మీడియా నుంచి వస్తున్న ప్రశ్నలకు మరోసారి భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. భారత్ రాజకీయ కారణాలతో కాకుండా, అవసరాలు, మార్కెట్ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. చమురు ఖర్చులు, లభ్యత ఆధారంగా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఫిన్లాండ్‌లో కుల్తరాంతా టాక్స్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2022లో రష్యాపై ఆంక్షలు విధించిన తర్వాత ప్రపంచ ఇంధన మార్కెట్‌లో మార్పులు చోటుచేసుకున్నాయని, యూరప్ దేశాలు మిడిల్ ఈస్ట్ నుంచి భారీగా కొనుగోలు చేయడంతో భారత్ ప్రత్యామ్నాయంగా రష్యా చమురును వైపు వెళ్లాల్సి వచ్చిందని జైశంకర్ చెప్పారు.

భారత వాదనకు ఫిన్లాండ్ నుంచి మద్దతు లభించింది. ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి ఎలినా వాల్టోనెన్ భారత్‌కు మద్దతుగా నిలిచారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత వెస్ట్రన్ దేశాలు అమలు చేసిన చమురు ధర పరిమితి నిబంధనలకు లోబడే భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. చమురు ధర పరిమితి విధించడం వెనక ఉద్దేశం ప్రపంచ దేశాలు రష్యా చమురును పూర్తిగా కొనకుండా ఆపడం కాదని, చమురు సరఫరా కొనసాగుతూనే రష్యాకు అధిక లాభాలు రాకుండా చూడటమే లక్ష్యమని ఆమె చెప్పారు.

ఇదే సమయంలో, రష్యా ఆయిల్ కొనుగోలు చేయమని అమెరికానే చెప్పిందని జైశంకర్ అన్నారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌లో చోటుచేసుకున్న మార్పుల కారణంగా భారత్ తన ఇంధన వనరుల్ని విస్తరిస్తోందని జైశంకర్ తెలిపారు. ప్రస్తుతం మా అతిపెద్ద చమురు సరఫరా దారు రష్యా, సహజ వాయువు సరఫరాలో అమెరికా మొదటి స్థానంలో ఉందని, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఈ స్థానంలో ఖతార్ ఉండేదని ఆయన వెల్లడించారు. గల్ఫ్ దేశాలతో భారత్ సంబంధాలు కేవలం చమురు వరకే పరిమితం కావని, అవి వ్యూహాత్మకంగా కూడా ఎంతో కీలకమని ఆయన వివరించారు.

# వాయుసేన విమాన ప్రమాదంలో తీవ్ర విషాదం.. ఐదుగురు రక్షణ సిబ్బంది మృతి



తెలుగు గళం: అసోంలోని జోర్‌హాట్ ఎయిర్‌బేస్ వద్ద శనివారం ఉదయం భారత వాయుసేన రవాణా విమాన ప్రమాదం కూలిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర విషాదం నెలకొన్నట్లు తెలుస్తుంది. ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ అవుతున్న సమయంలో వాయుసేనకు చెందిన AN-32 రకం విమానం ఒక్కసారిగా కూలిపోవడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు రక్షణ సిబ్బంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతుల్లో ఇద్దరు ఉన్నతాధికారులు

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో ఇద్దరు వాయుసేన అధికారులు కాగా, మిగిలిన ముగ్గురు ఇతర విమాన సిబ్బంది ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరొక సిబ్బందిని రెస్క్యూ టీమ్స్ తక్షణమే సమీపంలోని సైనిక ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రన్‌వేపై ల్యాండైన తరుణంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే విమానం అదుపుతప్పి కూలిపోయి, మంటల్లో చిక్కుకుందని ప్రాథమిక నివేదికలు తెలుపుతున్నాయి. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు వాయుసేన ఉన్నతాధికారులు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించారు. కాగా ఐదుగురు రక్షణ సిబ్బంది మృతిపై వాయుసేన అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.

# ప్రజల భద్రతతో పాటు సంక్షేమానికి కృషి

## : ఎస్పీ నితిక పంత్




ఆసిఫాబాద్,తెలుగు గళం: : ప్రజల భద్రతతో పాటు వారి సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ పని చేస్తోందని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం తిర్యాణి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో గిరిజనులకు 87 సోలార్ లైట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇటువంటి సామాజిక సేవాకార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

విద్యుత్ సౌకర్యాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో సోలార్ లైట్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారతాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఆదాకు కూడా సోలార్ శక్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కేవలం చట్ట అమలు. శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ప్రజల సంక్షేమం, భద్రత, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు చేపడుతునే సమాజ సేవలో భాగస్వాములవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ అనిత రెడ్డి, వెంకటేశ్వరి, సీఐ సంజయ్, ఎస్ఐలు సుబ్బారావు, సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పొన్కల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం..



మామడ ,తెలుగు గళం: : మండలంలోని పొన్కల్ గ్రామంలో అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పని ప్రదేశంలో సీనియర్ సిటిజన్, మహిళలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్కల్ హోమియో వైద్యురాలు డాక్టర్ ఎం. సంతోషి, ఫార్మసిస్ట్ నర్సారెడ్డి, యోగ శిక్షకులు యుగంధర్, మౌనిక, సిబ్బంది నర్సవ్వ, గ్రామస్తులు ఉన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత మావలే దత్త మాంగ్ కు సన్మానం



జైనూర్ ,తెలుగు గళం: : జైనూర్ చెందిన మాంగ్ సమాజ్ సంఘం కొమరం భీ0 అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎన్ హెచ్ ఆర్ సి ఆసిఫాబాద్ జిల్లా వైస్ చైర్మన్ మావలే దత్త మాంగ్ కు ఇటీవల దళిత రత్న అవార్డు రావడంతో జైనూర్ లో శనివారం మాంగ్ సమాజ్ అశ్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ కాంబ్లే, నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మంచి సేవలు అందించినందుకు ప్రభుత్వ పరంగా దళిత రత్న అవార్డు రావడంతో పాటు ఎన్ హెచ్ ఆర్ సి లో అసిఫాబాద్ జిల్లా వైస్ చైర్మన్ పదవి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఇలాగే మంచి సేవలందించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రియాజ్, సయ్యద్ అబ్రార్, షేక్ లి యాజ్, గిత్తే ఉద్ధవ్ పాల్గొన్నారు.

# అసభ్య పదజాలంతో దూషించి.. జైలుపాలై..!

తెలుగు గళం: అసభ్య పదజాలంతో దూషించి, ఆపై దాడికి పాల్పడిన కేసులో ఓ వ్యక్తి జైలు పాలయ్యాడు. లైజన్ అధికారి ఎం.రవీందర్ ఠాకూర్ తెలిపిన వివరాల మేరకు.. ఇంద్రవెల్లి మండలం సట్వాజీగూడకు చెందిన గిల్చె నారాయణ... 2021 జనవరి 3న అదే మండలం జాలం తండాకు చెందిన బర్ద్వాల్ సంతోష్‌తో మరో వ్యక్తి గురించి మాట్లాడారు. దీంతో కోపోద్రిక్తుడైన బరద్వాల్ సంతోష్ అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేశాడు. ఈ విషయమై ఇంద్రవెల్లి పీఎస్‌లో కేసు నమోదు కాగా.. పోలీసులు తుది నివేదికను కోర్టులో సమర్పించారు. సుదీర్ఘ వాదనల అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్.డానీ రూత్ శనివారం తీర్పును వెలువరించారు.

# మోదీ 12 ఏళ్ల పాలన దేశ చరిత్రలో స్వర్ణాధ్యాయం



తెలుగు గళం: భారతదేశంలో అత్యధిక కాలం ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు.

శనివారం కడెం మండలంలోని కొండుకూర్ ఎస్కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన -- నిర్మల్ జిల్లా ప్రతినిధుల సమ్మేళనం' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ, పన్నెండేళ్ల సుదీర్ఘ పాలనలో ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు.

సాధారణంగా ఏ ప్రభుత్వం అయినా కొద్ది సంవత్సరాలకే ప్రజల్లో వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, అయితే స్థిరమైన, ప్రజాకేంద్రిత పాలనతో మోదీ అత్యధిక కాలం ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రధానిగా నిలిచారని పేర్కొన్నారు.

పరిపాలన అంటే కేవలం అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల విశ్వాసాలను ప్రపంచవ్యాప్తంగా గౌరవప్రదంగా చాటిచెప్పడం కూడా ముఖ్యమని, ఆ బాధ్యతను మోదీ సమర్థంగా నిర్వర్తించారని అన్నారు.

దశాబ్దాలుగా కొనసాగిన వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికి, 140 కోట్ల మంది భారతీయుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు మోదీ అని పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుంచి దేశ ప్రధానిగా ఎదిగి 12 ఏళ్ల పాటు ప్రజాసేవలో కొనసాగడం ఆయన కృషికి నిదర్శనమన్నారు.

ఆర్టికల్ 370 రద్దు, ఉగ్రవాదంపై కఠిన చర్యలు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ గతిని మార్చారని కొనియాడారు.

'ప్రధానమంత్రి కాదు, ప్రధాన సేవకుడిని' అని చెప్పడమే కాకుండా ఆ మాటలను చేతల్లో నిరూపించిన నాయకుడు మోదీ అని అన్నారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి దేశ సేవకే అంకితమైన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.

గత 12 ఏళ్ల పాలనలో ప్రధాని లేదా కేంద్ర మంత్రివర్గంపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకపోవడం కేంద్ర ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని అన్నారు. ఇది దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఆకుల శ్రీనివాస్, రాజు యాదవ్, యాతాళం చిన్నారెడ్డి, జిల్లా నాయకులు నల్లా రవీందర్ రెడ్డి, సత్యం చంద్రకాంత్, బుర్ర రమేష్, ఎన్. శారద, అంకం మహేందర్, నల్లా రమేష్, తాడేవర్ సాయినాథ్, జిల్లా వ్యాప్తంగా మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, బీజేపీ కడెం మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు

Printed and Published by BARISHETTI SRIKANTH on be half Of Telugu galam
H.No: H.NO: 8-2-293/82/BJR/127, BJR NAGAR, FILM NAGAR, GREATER HYDERABAD(M.CORP), PO:JUBILEE HILLS, HYDERABAD, TELANGANA - 500033.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.